16)ధన్యాసి

ప॥ పెట్టిననీ వెఱుగుదు పెనుదిక్కు। జట్టిగా శ్రీహరి నీకు శరణు చొచ్చితిమి॥

చ॥ కర్మమూలమైనట్టికాయము మోచి నేను। కర్మము విడువబోతే కడుసంగతా।
మర్మమెఱిగిననీవే మాయల గట్టుండగాను।పేర్మి నే విడువబోతే బిగియదా కట్టు॥

చ॥ బంధమూలమైనట్టిప్రపంచమందు నుండి। బంధము బాసేనంటే బాసునా అది।
అంధకారమైనట్టి అజ్ఞానాన దోసితివి। అంధకారమున వెలు గరసితే గలదా॥

*****************************************************************************************************************



చ॥ నిచ్చలు నీసంసారపునీరధిలోన మునిగి। చొచ్చి వెళ్ళి చేరేనంటే జోటు గలదా।
యిచ్చట శ్రీవేంకటేశ యిహమందే పరమిచ్చి। అచ్చు మోపి యేలగా నే నన్నియు దెలిసితి॥